సంచలన స్రవంతి కథల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన కథ

"అమ్మగారూ." అన్న పిలుపు విని తలెత్తి చూసింది రాస్తున్న వేదవతి.

"నా కొడుకు విశ్వ బి. కాం. ఫస్టుక్లాసులో ప్యాసయ్యాడు. మీరు నాపై దయుంచి, అయ్యగారికి విషయం చెప్పి....ఎక్కడైనా ఉద్యోగం." ఆపై గొంతు పెగల్లేదు తోటమాలి రంగయ్యకు.

"నీ కొడుక్కి ఉద్యోగమా? ఏం రంగయ్యా! ఉద్యోగాలెక్కడైనా చెట్లకి కాస్తాయనుకుంటున్నావా కోసియ్యడానికి? ఎమ్.ఏలూ ఏమ్.కామ్‌లూ చదివినవాళ్ళకే దిక్కులేదు." ఒక్కొక్కమాటే ఒత్తిపలుకుతూ అంది.

"అలా అనకండమ్మగారూ! అయ్యగారు తలచుకొంటే ఎక్కడో ఓ చోట చిన్న ఉద్యోగం ఇప్పించలేకపోరు. గవర్నమెంటు ఉద్యోగమైతే వాడిబతుకు వాడు బతికేస్తాడు. నాకావయసు పొమ్మంటోంది. కాడు రమ్మంటోంది.' ఆడికో దారి సూపెడితే నెనేమైనా ఫర్వాలేదంటూ" దీనంగా చూసాడు.

"రంగయ్యా! చెబితే అర్థం చేసుకోవాలి చదువుకున్న ప్రతివాడూ ఉద్యోగాలంటూ ఎగబడితే ఎలా? నిజమే అయ్యగారిచేతిలో పవరుంది కానీ, పెద్ద పెద్ద వాళ్ళ దగ్గర్నుంచీ. మినిష్టర్ల దగ్గర్నుంచీ, వచ్చిన రికమండేషన్లను కాదని, నీ కొడుకెక్కలా ఇవ్వగలరు చెప్పు? ఏదో చిన్న దబ్బా పెట్టుకొని వ్యాపారం సాగించమను. గవర్నమెంటు లోనిస్తుంది. ఆపై కావాలంటే వెయ్యో, రెండువేలో మీ అయ్యకు చెప్పి నేనిప్పిస్తా. మళ్ళీ నెలనెలా జీతంలో పట్టించేద్దువు. వెళ్ళు. వెళ్ళి పనిజూసుకో అయ్యగారొచ్చే వేళయింది. అసలే ఆఫీసులో విసిగిపోయి వస్తారు. ఇక్కడకూడా అదే గోలా" చిరాగ్గా చూసిందామె

విసుపోయాడు రంగయ్య. "ఎంత తేలికగా చెప్పిందీయమ్మ. పోనీ చెప్పి చూస్తాననైనా అనలేదే. కష్టపడి పైసా పైసా కూడబెట్టి రెక్కలు ముక్కలు చేసుకొని చదివించింది దబ్బా పెట్టుకోడానికా?" మనసులోనే మథనపడుతూ వెనుదిరిగాడు.

వేదవతి భర్త రాజారాం సంవత్సరం క్రితం ఈ వూరికి ట్రాన్స్‌ఫరై వచ్చాడు. బయటెంత స్ట్రిక్ట్ ఆఫీసరైనా, ఇంట్లో మాత్రం సులోచన మాట కాదనలేడు. ఆ సంగతి గ్రహించిన రంగయ్య ఎలాగైనా, ఆమెను కాకాపట్టి, కొడుక్కు ఉద్యోగం ఇప్పించాలని ఆశపడ్డాడూ సులోచన ఖచ్చితంగా చెప్పడంతో ఇక ఈ ఆఫీసులో ఉద్యోగం వస్తుందన్న ఆశ కుసీళ్ళు దులుకొమ్మని కొడుక్కి చెప్పాడా నాడే.

*  *  *  *

ఆ రోజు ఆదివారం.

కొడుకు భవిష్యత్తును గూర్చిన ఆలోచనలతో ఒగులుగా పడుకున్నాడు రంగయ్య. అంతలో చేతిలో పుస్తకంతో లోపలికొచ్చాడు విశ్వ

రాగానే తండ్రి మంచంపై కూర్చుని నాన్నా ఈ ఫొటో ఎవరిదో చెప్పు?' అంటూ పుస్తకం తండ్రిచేతికిచ్చాడు.

అరే ఈ ఫొటో మా అమ్మగారిదిలా వుందే." అంటూ లేచికూర్చుని తేరిపార జూసాడు "సందేహంలేదు. వేదవతమ్మ గారే' అంటూ తలూపాడు.

"అమ్మగారు కథలు చాలా బాగా వ్రాస్తారు నాన్నా! ఆమె నా అభిమాన రచయిత్రి." సంతోషంగా చెప్పేడు మెరిసేకళ్ళతో.

"కావొచ్చురా విశ్వా! అందుకేనేమో ఎప్పుడూ రాసుకుంటూ.... అప్పుడప్పుడూ, ఇంతలావు కవరిచ్చి ప్యూన్ శంకర్రావుతో పోస్ట్ చేయిస్తుంటుంది" ఆలోచిస్తూ అన్నాడు. "ఈసారి అమ్మగారికథకు ఫస్ట్‌ప్రైజ్ వచ్చింది. అందుకే ఆమెనుగూర్చిన వివరాలన్నీ వ్రాసారిందులో." హుషారుగా అన్నాడు విశ్వ.

'ఆమెకు ప్రైజొస్తే వీడికెందుకో ఇంత సంతో... ఆరోజు తనకూ... ఆమెకూ మధ్య జరిగిన



సంభాషణ విని, వీడుకూడా చాల బాధపడ్డాడే. అప్పుడే మరచిపోయాడా? మనసులోనే గొణుక్కున్నాడు. విజిల్ వేసుకుంటూ వెళ్తున్న కొడుకునుచూసి.

* * *

ఆరోజు బుధవారం. అమ్మగారికొచ్చిన గులాబీరంగు ఉత్తరాన్ని తీసుకువెళ్ళిచ్చాడు రంగయ్య.

"శ్రీమతి వేదవతి గారికి,

విశ్వ నమస్కరించి వ్రాయునది. మీ రచనలనెన్నో చదివిన నేను మీ అభిమానిని మీరు వ్రాసిన అనుబంధాలు నవలకు ప్రథమబహుమతి రావడం నన్నెంతో ఆనందపరచింది. ఈ శుభ సమయంలో, మీకు నా మనఃపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మీ రచనలు ఇతర రచనలకంటే భిన్నమైనవేకాక, అవి సమాజానికి చక్కని సందేశాలిస్తాయనడం అతిశయోక్తి కాదు. మీ రచనలు ఈ సాహితీవనాన వికసించే అపురూప సుమాలు. కలకాలం మీ కలమిలా వర్ధిల్లాలని కోరుతూ....

మీ అభిమాని,

విశ్వ."

పి:యస్: మీ అభ్యంతరం లేకపోతే మీ సైన్ చేసిన ఒక ఫోటో క్రింది ఎడ్రస్‌కు పంపగలరు'.

ఆ ఉత్తరం చూసిన వేదవతి పెదవిపై ఓ హాసరేఖ తొంగిచూసింది. ఇలా ఉత్తరాలు రావడం కొత్తకాకున్నా, ఈమధ్య క్రొత్తక్రొత్త రైటర్స్ వచ్చినప్పటినుంచీ, తనకిలాంటి అభిమానులసంఖ్య తగ్గిపోయింది.

ఈ ఉత్తరం చూసేటప్పటికి ఆమెహృదయం ఉప్పొంగి పోయింది. వెంటనే తన ఫోటోతో పాటుగా ఓ ఉత్తరాన్ని జతచేసి, మరీ పంపిందామె. అలా ఉత్తర ప్రత్యుత్తరాలద్వారా తనఅభిమాన పాఠకుడో ఫస్టుక్లాసు గ్రాడ్యుయేట్ అయ్యుండి, ఉద్యోగంలేక బాధపడుతున్నాడని తెలుసుకొని భర్తకు చెప్పి ఉద్యోగంవేయించింది

విశ్వ శ్రమ వృధాకాలేదు. సహజంగానే సూక్ష్మగ్రాహిఐన విశ్వ ప్రతీవ్యక్తిలోనూ, ఏదో ఒక వీక్‌పాయింట్ ఉంటుందనీ.... గురిచూసి దానికి బాణంవేయాలని ఆలోచించే, మనస్తత్వం కలవాడు. తన తండ్రిద్వారా ఆమెను గూర్చి వినివుండటంవలన, ఆదేసమయంలో ఆమె ఓ మంచి రచయిత్రిఅని తెలుసుకొని, ఈ ప్లాన్ ఆలోచించాడు. తన ప్లాన్ సక్సెసై ఉద్యోగం దొరికతేసరి, లేకుంటే వచ్చే నష్టమేమీఉండదని తన స్నేహితుని ఇంటిఅడ్రస్‌వ్రాసి అనుకున్నది సాధించాడు.

ఐతే ఒక్కపైసా ఖర్చుకాకుండా తను పని చేసే ఆఫీసుకుచెందిన బ్రాంచిలోనే విశ్వ ఎలా ఉద్యోగం సంపాదించగలిగాడోనన్న ప్రశ్నకు మాత్రం సమాధానం దొరకలేదు రంగయ్యకు.

—స్వర్ణ

చిన్నచింతకుంట (మండలం) 509 131
మహబూబ్‌నగర్ (జిల్లా)

# ఇక్కడంతా క్షేమం



36 స్రవంతిలో 'ఎలాంటి ఉత్తరాలను'మీరు ఎవాయిడ్ చేస్తారో ప్రచురించడం చాలాబావుంది. ఇది పత్రికా ప్రపంచలోనే ప్రప్రథమం అనుకుంటాను.అలాగే "కాష్మోరా సమాధానాలు"లో కొన్ని చచ్చుప్రశ్నలను వేయడం కూడా ఎవాయిడ్ చేస్తే బావుంటుంది. కొత్త రచయితలతో సీరియల్స్ రాయించాలనుకున్న మీ సాహస ప్రయత్నానికి కంగ్రాట్స్.

-విజేంద్రనాథ్, ఆదోని

• మీ సంపాదకత్వంలో వెలువడినస్రవంతి నెం-30లో "పేరు వెనుక కథ"కి ఫోటోలు పంపించే వారి ఫోటోలు కనీసం రోజుకు వంద వరకు మా కార్యాలయానికి వస్తున్నాయి. అందులో వారానికి ఓ పదిమందిని మాత్రమే తృప్తి పరిచి, మిగిలిన ఆరొందలపై చిలుకు పాఠకుల్ని నిరీక్షణలోకి తోసి....తాయిలం చూపించి స్రవంతి సర్క్యులేషన్ పెంచే దుస్థితి మాకొద్దు" అన్నారు.

మీరు నూతనంగా ప్రవేశపెట్టిన స్రవంతి నెం-37లోని "ముత్యమంతా పసుపు" శీర్షికకి ఫోటో జతచేర్చి పంపమన్నారు. ఈ లెక్కన రోజు స్రవంతి కార్యాలయానికి వంద వరకు పాఠకులు పంపిన ఫోటోలు వస్తాయి....దయచేసి అర్థం చేసుకోగలరు

"ముత్యమంతా పసుపు" శీర్షికకి పాఠకులు పంపించిన నవల్లోని వాక్యాల్ని ప్రచురిస్తే కనీసం ఇరవైనుండి ముప్పైమంది పాఠకుల్ని తృప్తి పరచవచ్చు. ఫోటోలతో సహా ప్రచురిస్తే అందులో పదిమంది పాఠకుల్ని మాత్రమే తృప్తి పరచగలరు. దీనికి మీ సమాధానం ఏమిటి?

-యం. రతన్‌హరీష్ కుమార్, గోదావరిఖని

• స్రవంతి 37వ సంచికలో యర్రంశెట్టి శాయిగారి కొంగుచాటు కృష్ణుడు సీరియల్ 9వ పేజిలో 2వ కాలమ్‌లో ఒక చోట "దేశ మంతా క్షణాల్లోమూతబడిపోయింది, పార్టీలు, ఆఫీసులు, దుకాణాలు అన్నీ మూసేశారు" అని రాసారు. కానీ 10వ పేజిలో సాత్వికరావ్, రాధ రెస్టారెంట్‌లోకి ఎలా వెళ్తారు ఇది ఎలా సంభవము దేశమంతా బంద్ అయిపోతే ఆ రెస్టారెంట్ మాత్రం ఎలా తెరిచారు. మాకు అర్థంకావడము లేదు.

-టి.వి.యస్. శ్రీనివాస్‌రావ్, అనకాపల్లి,

• అన్ని పత్రికల కంటె మిన్నగా కొత్త ఒరవడిని సృష్టించిన "స్రవంతి"లో సీరియల్స్" ఏవి అంత ఇంట్రెస్టింగ్‌గా లేవు. కాస్త మంచి సీరియల్స్ వేస్తే మంచిది. తీసివేసిన శీర్షికలు పింక్‌పేజీ, కథ రాయండి మళ్ళీ ప్రవేశపెట్టాలని మనవి. అలాగే ఈ మధ్య కార్టూన్స్‌కు స్థానం లభించడం లేదు. "లోచనాలోచనస్రవంతి" మాత్రం ఓ అద్భుతమైన శీర్షిక, కొత్తమార్పులు చేసి మా ముద్దుల స్రవంతిని కొత్త పెళ్ళికూతురిలా తయారు చేస్తారని ఆశిస్తూ.

-స. హెచ్. శ్రీనివాస్, గోదావరిఖని

## పదవ వారం న్యూట్రిన్ విజేతలు

గమనిక :

ఈసారి రెండు వేల రెండొందల అరవై ఎంట్రీ లొచ్చాయి. అందులో కేవలం నూట పన్నెండు మంది కరెక్ట్‌గా రాశారు. వారిలో లాటరీ పద్ధతిలో ప్రథమ, ద్వితీయ బహుమతులు, పది కన్సొలేషన్ బహుమతులు ప్రకటిస్తున్నాం.

బంపర్ బహుమతుల వివరాలు వచ్చే వారం....

1. మొదటి బహుమతి

వి. శిరీష
శ్రీ వి. వెంట్రామయ్య
8432. శ్రీకషన్‌కాలనీ వరంగల్-506002

2. రెండవ బహుమతి

కె. శివరామకృష్ణ ప్రసాద్
స్టేట్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా
ఏలూరు - 534006.

పది కన్సొలేషన్ బహుమతులు.

1. కె. రాధిక, వేమూరు.
2. శ్రీమతి కె. శ్రీరంజని, ఏలూరు.
3. బి. రామకృష్ణ, ఏలూరు,
4. రమా, ఏటికొప్పాక,
5 కె. చంద్రశేఖర్, తెనాలి.
6. శ్రీమతి సి.హెచ్.పద్మ.
7. శ్రీమతి వి.లక్ష్మికుమారి, పెద్ద గుమ్మలూరు.
8. షేక్ కరీముల్లా, పొన్నూరు.
9. ఎం.వి. లక్ష్మి, రాయివరం,
10. కె. అన్నపూర్ణ, తిలక్‌నగర్